తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 79 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ గురువారం 24 -10-2024 వెల: 5/రూ -



## లోపాలు తేలినా.. నష్ట నివారణ చర్యలు తీసుకోలేదు

కాళేశ్వరం బరాజ్‌లపై పీసీ ఘోష్ కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్‌లో ఈఎన్సీ బి.నాగేంద్రరావు వెల్లడి

బరాజ్‌లలో లోపాలపై తనిఖీ చేసి నివేదికలిచ్చాం

కానీ నష్టనివారణ చర్యలను రామగుండం ఈఎన్సీ చేపట్టలేదు

ఉన్నత స్థాయి ఆదేశాలతోనే బరాజ్‌లలో నీటి నిల్వలు కొనసాగించారు

భారీ నిల్వల వల్ల ఇసుక కొట్టుకుపోయి బరాజ్‌లు దెబ్బతిని ఉండొచ్చని వివరణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడి గడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో లోపాలపై 2021 అక్టోబర్, నవంబర్‌లలో తనిఖీలు నిర్వహించి నివేదికలు ఇచ్చినా.. రామగుండం మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లు నష్ట నివారణ చర్యలు తీసుకోలేదని నీటిపారుదల శాఖ ఈఎన్సీ (ఓఅండ్ఎం) బి.నాగేంద్రరావు ఆరోపించారు. బరాజ్‌ల ఎగువన, దిగువన సీసీ బ్లాకులు కొట్టుకుపో యాయని, దిగువన వేరింగ్ కోట్ దెబ్బతిన్నదని నివేదికలలో తెలిపామని వివరించారు. ప్రాజెక్టుల ఈఈలు, ఎస్ఈలు, సీఈలు దీనికి బాధ్యులని.. బరాజ్‌లలో లోపాలున్నట్టు ఎన్నడూ నల్లా వెంకటేశ్వర్లు తమకు నివేదిక సమర్పించలేదని పేర్కొ న్నారు.కాళేశ్వరం బరాజ్‌లపై విచారణలో భాగంగా జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్

2లో

# మంత్రులు చురుగ్గా పనిచేయాలి: చంద్రబాబు



సంఘటనలపై ఎప్పటికప్పుడు స్పందించాలి

ప్రభుత్వం చేసే పనులనూ చెప్పుకోలేకపోతే ఎలా?

ఉచిత ఇసుక గురించీ చెప్పలేకపోతున్నారు

కేంద్రం చేసిన పనులపైనా ప్రచారం చేద్దాం

రెండు నెలల్లో అభివృద్ధిని పట్టాలెక్కించాలి

కేబినెట్ భేటీలో సీఎం పిలుపు

అమరావతి: 'మంత్రులందరూ నాతో పోటీ పడాలి.. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఇన్‌చార్జి మంత్రులు, స్థానిక మంత్రులు తక్షణమే స్పందించాలి. ప్రభుత్వం చేసిన మంచి పనులను కూడా మంత్రులు ప్రచారం చేసుకోలేకపోతున్నారు' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రివర్గ సమావేశంలో పలు సూచనలు చేశారు. ఉచిత ఇసుక విధానం ప్రకటించి 15 రోజులవుతున్నా.. ప్రజలకు ఆ విషయాలను సరిగా చెప్పలేకపోతున్నారని ఆక్షేపిం చినట్లు తెలిసింది. ఈ విధానం సక్రమంగా అమలయ్యే బాధ్యతను జిల్లా, ఇన్‌చార్జి మంత్రులు తీసుకోవాలన్నారు. పెన్షన్లు ఇచ్చామని, అన్న క్యాంటీన్లు అమల్లోకి తెచ్చామని, రైతులకు కల్పించిన ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. విజయనగరం జిల్లాలో డయేరియాలాంటి

మిగతా 2లో

# క్షీణించిన శాంతి భద్రతలు

పోలీసులకు స్వేచ్ఛనివ్వాలి

సీసీ కెమెరాలు పనిచేయకపోతే బాగు చేయించాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

లింగారెడ్డి కుటుంబసభ్యులకు పరామర్శ



అంబర్‌పేట: తెలంగాణలో శాంతిభద్రతలు క్షీణించాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రభుత్వం పోలీసులను స్వేచ్ఛగా పనిచేయనివ్వడంలేదని ఆరోపించారు. రాష్ట్రంలో వెంటనే హెూం శాఖ మంత్రిని నియమించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బుధవారం

2లో



## బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో కిషన్‌రెడ్డి?

బలంగా వినిపిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడి పేరు


దేవేంద్ర ఫడ్నవీస్, ధర్మేంద్ర ప్రధాన్, శివరాజ్‌సింగ్ చౌహాన్‌ల పేర్లూ

పరిశీలన.. దక్షిణాది రాష్ట్రాల నుంచే ఎంపికకు అవకాశం

దక్షిణ భారతంలో పార్టీని పటిష్టం చేయడమే లక్ష్యం

డిసెంబర్ చివరికి కొత్త అధ్యక్షుడి ఎంపిక

# తీవ్ర తుపానుగా 'దానా'



నేటి మధ్యాహ్నం నుంచి ఉత్తరాంధ్రలో వర్షాలు

నేటి అర్ధరాత్రి తీరం దాటే ప్రక్రియ ప్రారంభం

రేపు ఉదయం బిటర్కనికా-దమర వద్ద తీరం దాటే అవకాశం

విశాఖపట్నం/అమరావతి: తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన దానా తుపాను తీవ్రరూపం దాల్చింది. ఇది వాయవ్య దిశగా గంటకు 12 కి.మీ.

మిగతా 2లో

## శారదా పీఠానికి భూకేటాయింపులు రద్దు

శారదా పీఠానికి భూకేటాయింపులు రద్దు

సంబంధిత జీవోల రద్దుకు కేబినెట్ ఆమోదం

మహిళలకు 3 ఉచిత సిలిండర్లకూ పచ్చజెండా

ఇసుకపై సీనరేజ్ తదితర పన్నుల రద్దు

అమరావతి, అక్టోబరు : విశాఖ శారదాపీఠానికి గత

మిగతా 2లో

# తప్పంతా సర్కారుదే: వైఎస్ జగన్



నాలుగున్నర నెలల్లో రాష్ట్రంలో వరుసగా అఘాయిత్యాలు

చంద్రబాబు బాధ్యత తీసుకుని ప్రజలకు క్షమాపణలు చెప్పాలి

ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగిన వైఎస్ జగన్

ఏకంగా 77 మంది మహిళలు, పిల్లలపై అత్యాచారాలు

వీరిలో ఏడుగురి హత్య.. ఐదుగురు ఆత్మహత్య

ప్రభుత్వం నుంచి స్పందన కరువు.. రెడ్‌బుక్ అమలులో పోలీసులు

దళితులు, పేదలంతా మా వారే.. వారికి తోడుగా ఉంటాను

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే.. అప్పుడు వీళ్లందరికీ జైలే

గుంటూరు: 'రాష్ట్రంలో అక్క చెల్లెమ్మలు బతికే పరిస్థితి లేకుండా పోయింది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 77 మందిపై అత్యాచారాలు జరిగాయి. వీరిలో ఏడుగురు హత్యకు గురి కాగా, ఐదుగురు ఆత్మహత్యలు చేసుకున్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం అమలుపై దృష్టి పెట్టిన ప్రభుత్వం..

మిగతా 2లో

## ప్రియాంక నామినేషన్

కాల్పెట్టా నగరంలో భారీ రోడ్ షో

వయనాడ్ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామని స్పష్టికరణ

2లో



# ప్రియాంక నామినేషన్

(మొదటి పేజీ తరువాయి)

వయనాడ్: కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీకి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం రాత్రి కేరళకు చేరుకున్న ప్రియాంక బుధవారం వయనాడ్ జిల్లా కేంద్రమైన కాల్పెట్టా నగరంలో దాదాపు 2 కిలోమీటర్ల మేర భారీ రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కర్నాటక, తెలంగాణ ముఖ్యమంత్రులు సిద్ధరామయ్య, రేవంత్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేలాదిగా హాజరైన జన వాహినిని ఉద్దేశించి ప్రియాంక ప్రసంగించారు. మొదటిసారిగా 1989లో 17 ఏళ్ల వయసులో తన తండ్రి రాజీవ్ గాంధీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. అప్పటినుంచి 35 ఏళ్లుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే ఉన్నానని తెలిపారు. తన తల్లి సోనియా, సోదరుడు రాహుల్‌తోపాటు కాంగ్రెస్ నేతల కోసం ప్రచారం చేశానని వెల్లడించారు. తన విజయం కోసం తాను ప్రచారం చేసుకోవడం ఇదే తొలిసారి అని ఉద్ఘాటించారు. వయనాడ్‌లో పోటీ చేసే అవకాశం కల్పించిన మల్లికార్జున ఖర్గేకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రియాంక పేర్కొన్నారు. ఉప ఎన్నికలో తనను గెలిపించాలని కోరారు. వయనాడ్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణంగా, గొప్ప గౌరవంగా భావిస్తానని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. మొత్తం ప్రపంచమంతా తన సోదరుడు రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా మారిన సమయంలో వయనాడ్ ప్రజలు మాత్రం ఆయనకు అండగా నిలిచారని చెప్పారు. తన కుటుంబమంతా వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. వయనాడ్‌ను విడిచి వెళ్తున్నందుకు రాహుల్ బాధపడుతున్నారని వెల్లడించారు. రాహుల్‌కు, ప్రజలకు బంధాన్ని తాను మరింత బలోపేతం చేస్తానన్నారు.

### వయనాడ్‌కు ఇద్దరు ఎంపీలు: రాహుల్

తన చెల్లెలు ప్రియాంక బాగోగుల మీరే చూసుకోవాలి అంటూ వయనాడ్ ప్రజలకు రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు. తనకు మద్దతు ఇచ్చినట్లుగానే తన సోదరికి సైతం ఇవ్వాలన్నారు. వయనాడ్‌కు తాను అనధికారిక ఎంపీనని, ప్రియాంక అధికారిక ఎంపీ అవుతుందని చెప్పారు. పార్లమెంట్‌లో వయనాడ్‌కు ఇద్దరు ఎంపీలు ఉంటారని స్పష్టంచేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ... ప్రియాంకా గాంధీని ఆశీర్వదించాలని వయనాడ్ ఓటర్లను కోరారు. రోడ్ షో అనంతరం ప్రియాంకా గాంధీ వయనాడ్ కలెక్టరేట్‌కు చేరుకొని, నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కె.సి.వేణుగోపాల్ ఉన్నారు. నామినేషన్ తర్వాత ప్రియాంక, రాహుల్ పుత్తుమల శ్మశాన వాటికను సందర్శించారు. వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు.

# మంత్రులు చురుగ్గా పనిచేయాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సంఘటనలపై స్థానికంగా ఉన్న మంత్రులు వెంటనే స్పందించి ఉండాల్సిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తోందని.. రూ.100 కోట్లతో పలు చోట్ల రైల్వే ఓవర్ బ్రిడ్జిలను నిర్మిస్తోందని, ఈ విషయాలపై కూడా ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. బోగస్ పెన్షన్ల రద్దు, పెన్షన్ మంజూరు విధి విధానాలపై 8 మంది మంత్రులతో ఉపసంఘం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను కేబినెట్ తిరస్కరించింది. పెన్షన్లు రద్దు చేసేందుకు ప్రస్తుతమున్న ఆరంచెల విధానాన్ని కూడా ఎత్తివేయాలని తీర్మానించింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రూపొందించిన అర్హతల ఆధారం గా పెన్షన్లు మంజూరుచేయాలని, తప్పుడు విధానంలో అనర్హులెవరైనా పెన్షన్లు పొందినట్లు ఫిర్యాదులొస్తే గ్రామసభలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసినట్లు సమాచారం. రాష్ట్రావతరణ దినోత్సవం ఎప్పుడు జరపాలనే అంశంపై కేబినెట్ భేటీలో కీలక చర్చ జరిగింది. పొట్టి శ్రీరాములు 1952 డిసెంబరు 15న ఆత్మార్పణ చేశారని, 1953 అక్టోబరు 1న ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటైతే.. ఉమ్మడి ఏపీ నవంబరు 1న ఆవిర్భవించిందని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ నుంచి ఏపీ జూన్ 2న విడిపోయిన తేదీపైనా చర్చ జరిగింది. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణను తెలుగుజాతి గుర్తించాలని సీఎం పేర్కొన్నారు. జూన్ 2న ఏర్పడిన నవ్యాంధ్రను ఎలా గుర్తించాలనే అంశంపైనా చర్చ జరిగింది. గత టీడీపీ హయాంలో జూన్ 2 నుంచి వారం రోజుల పాటు నవ నిర్మాణ దీక్షలు చేపట్టామని మంత్రులు ప్రస్తావించారు. ఉచిత ఇసుక అమలుపై మంత్రులు ప్రత్యేక దృష్టి సారించాలని, దీనిపై అక్రమాలకు పాల్పడిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

# క్షీణించిన శాంతి భద్రతలు

(మొదటి పేజీ తరువాయి)

బాగ్అంబర్‌పేట సాయిబాబానగర్ కాలనీలో హత్యకు గురైన రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ లింగారెడ్డి దంపతుల ఇంటికి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి వెళ్లారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. లింగారెడ్డి దంపతులను పట్టపగలు కిరాతకంగా హత్య చేశారన్నారు. ఈ జంట హత్య కేసులో ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవని, దారుణమైన పరిస్థితులు ఉన్నాయంటూ స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చెప్పారని పేర్కొన్నారు. 'జగిత్యాలలో జీవన్‌రెడ్డి అనుచరుడిని హత్య చేశారు. ఇక్కడ హైదరాబాద్‌లో వృద్ధ జంటను కిరాతకంగా హత్య చేశారు. జంట హత్యలు జరగడంతో హైదరాబాద్‌లో ప్రజలు భయం తో ఉన్నారు' అని పేర్కొన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని నగర సీపీ, డీజీపీలను కోరుతున్నానన్నారు. 'పోలీసులకు సరైన వ్యవస్థ, స్వేచ్ఛ ఇచ్చి వాళ్ల పని వాళ్లను చేసుకోనివ్వాలి. పోలీసు అధికారులను మా పైకి.. అశోక్‌నగర్‌లో పిల్లల పైకి ఉసిగొల్పకుండా శాంతిభద్రతలు చూడనివ్వాలి. సమర్థవంతమైన పోలీసు అధికారులు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. వాళ్లకు స్వేచ్ఛ ఇవ్వాలి. వాళ్ల పని వాళ్లను చేయనివ్వాలి' అని అన్నారు.

లింగారెడ్డి, ఊర్మిళదేవి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, ఆత్మస్థైర్యాన్ని అందించాలన్నారు. తాము పది లక్షల సీసీ కెమెరాలు నగరంలో ఏర్పాటు చేశామని, అవి పనిచేయకపోతే ప్రభుత్వం బాగుచేయించాలని, సర్కారు పట్టించుకోకపోతే తామే వాటికి మరమ్మతులు చేయిస్తామని కేటీఆర్ చెప్పారు. జంట హత్యలకు పాల్పడిన నిందితులను వీలైనంత త్వరగా అరెస్టు చేసి ప్రజల ముందుంచాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు.

# తప్పంతా సర్కారుదే: వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి)

మహిళల రక్షణను గాలి కొదిలేసింది. మనవాడైతే పర్వాలేదు.. ఏం చేసినా చెల్లుబాటవుతుందనే ధోరణి వల్ల తెలుగుదేశం పార్టీ నేతల అఘాయిత్యాలు పెరిగిపోయాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికైనా మేలుకొని జరిగిన ప్రతి ఘటనకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. దారుణంగా లైంగిక వేధింపులకు గురై, గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సహానా కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. ఆస్పత్రిలోని మార్చురీకి వెళ్లి సహానా మృతదేహానికి నివాళి అర్పించారు. ఘటన జరిగిన తీరు, వైద్యం.. తదితర వివరాలను ఆమె కుటుంబ సభ్యులను, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సహానా కుటుంబ సభ్యులకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్‌సీపీ నుంచి 'హత్యా'చార బాధిత కుటుంబాలకు రూ.10 లక్షలు ఆర్థిక సాయం చేస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

### వాస్తవాలను ఎందుకు దాస్తున్నారు?

రాష్ట్రంలో శాంతి భద్రతలు ఏ స్థాయికి దిగజారాయో చెప్పేందుకు ఇక్కడ నా దళిత చెల్లి పరిస్థితి చూస్తే అర్థమవుతోంది. చేసిన వాడు మనవాడైతే చాలు.. వాడు ఏం చేసినా పర్వాలేదని కవర్ చేయడానికి, దొంగ కేసులు పెట్టడానికి చంద్రబాబు ప్రభుత్వం అండగా ఉంది. నవీన్ అనే వ్యక్తి చంద్రబాబుతో కలిసి దిగిన ఫొటోలు ఉన్నాయి. స్థానిక ఎంపీతో చాలా సన్నిహితంగా ఉన్న పరిస్థితి. ఫొటోలూ కనిపిస్తున్నాయి. ? ఇలాంటి వ్యక్తి సహానా పని చేస్తున్న ప్రదేశానికి వచ్చి, ఆమెను కారులో ఎక్కించుకుని వెళ్లాడు. అతనితోపాటు కొంతమందితో కలిసి మృగాలుగా ప్రవర్తించారు. ఆ చెల్లి శరీరం నిండా కందిపోయిన మచ్చలు కనిపిస్తున్నాయి. శారీరకంగా వేధించడమే కాకుండా ప్రైవేట్ పార్టుల్లో కూడా దెబ్బలు ఉన్నాయి. లైంగికంగా కూడా వేధించినట్లు కనపడుతోంది. ఆమె ప్రైవేటు పార్టులలో బ్లీడింగ్ కనిపిస్తున్నప్పుడు ఆ దిశగా ఎందుకు చర్యలు లేవు దాడి తర్వాత జీజీహెచ్‌లో పడేసి.. ఆమె కుటుంబ సభ్యులు వచ్చే సరికి జారుకున్నాడు. అప్పుడు అక్కడ నవీన్‌తో మరో ఇద్దరు ఉన్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఎప్పుడైనా ఇలాంటి ఘటన జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పని ఏమిటి? మేము తోడుగా ఉన్నామని చెప్పాల్సిన ధర్మం రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? తప్పు చేసిన వాడు ఎవరైనా, ఎలాంటి వాడైనా చట్టానికి అతీతుడు కాదు. కచ్చితంగా శిక్ష పడుతుందనే భరోసా ఇచ్చి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా?

ఎవరైనా కూడా ప్రభుత్వం నుంచి వచ్చి తప్పు జరిగిందమ్మా.. క్షమించమని కోరుతున్నాం.. అని ఎందుకు అడుగలేకపోతున్నారు? అన్ని రకాలుగా ఆదుకుంటూ మంచి పరిహారం ఇచ్చి ఎందుకు తోడుగా నిలబడలేకుపోతున్నారు? నా పక్కనే ఆ పాప తల్లి ఉంది. వాళ్ల చెల్లి ఉంది. వీళ్లు చెబుతున్నా, ఎవరూ పట్టించుకోని పరిస్థితి ఎందుకు వచ్చింది? ? నేను వస్తున్నానని తెలిశాక ఆలపాటి రాజా వచ్చాడట. అంతకు ముందు ఎవరూ రాలేదు. తెనాలి ఎమ్మెల్యే, మంత్రి మనోహర్ కనీసం చూడడానికి రాలేదు. హోం మంత్రిగానీ, ఇంకొకరు గానీ, కనీసం స్పందించిన పరిస్థితులు లేవు. ఆ ఫొటోల్లో నిందితుడు నవీన్‌కు సాక్షాత్తు చంద్రబాబు కండువా కప్పుతా ఉన్నాడు. గుంటూరు ఎంపీకి అత్యంత ఆప్తుడు. వెనకేసుకు తిరిగారు. ఇలాంటి వ్యక్తిని ప్రభుత్వం వెనుకేసుకు వస్తోంది. జరిగిన తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారం చేయాలని చూస్తోంది.

### చంద్రబాబు ప్రోత్సాహంతోనే ఇలా..

చంద్రబాబు నిందితులను వెనకేసుకొస్తుండటం వల్లే రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు ప్రతి చోటా జరుగుతున్నాయి. బద్వేల్‌లో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. 16 ఏళ్ల బాలికపై అత్యాచారం చేశాక పెట్రోలు పోసి నిప్పంటించారు.

శ్రీకాకుళం జిల్లాలో ఇద్దరు బాలికలను అతిదారుణంగా బర్త్ డే పార్టీ అని తీసుకెళ్లి కూల్ డ్రింక్స్‌లో మందు కలిపి తాగించి అత్యాచారం చేశారు. చేసింది శ్రీకాకుళం జిల్లా పలాసాలో టీడీపీ నేతల పిల్లలు. ఏం చేసినా మమ్మల్ని తాకలేరన్న ధీమాతో ఇద్దరు ఆడపిల్లల్ని బర్త్ డే పార్టీ అని చెప్పి తీసుకెళ్లి మందు కలిపి అత్యాచారం చేసిన ఘటన. జరిగిన దారుణాన్ని ఒప్పుకొని క్షమాపణ చెప్పాల్సింది పోయి ప్రభుత్వం ఏం చేస్తోంది? అక్కడ కూడా పంచాయితీ చేయడానికి ప్రయత్నిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే, స్థానిక మంత్రులు రంగంలోకి దిగి దాన్ని మాఫీ చేయాలని చూస్తున్నారు. పిఠాపురంలో తెలుగుదేశం నాయకురాలి భర్త 16 ఏళ్ల యువతికి మత్తు మందు ఇచ్చి, ఆటోలో ఎవరూ లేని ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. అక్కడ చెత్త కాగితాలు ఏరుకునేందుకు వచ్చిన వ్యక్తి ఆ బాలిక ప్రాణాలు కాపాడారు. లోకేశ్‌తో, అచ్చెన్నాయుడుతో ఈ పెద్ద మనిషి ఫొటోలు అందరూ చూశారు. ఈ ఘటన జరిగింది డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గం. కనీసం ఆయన ఈ పాప ఇంటికి పోయారురా? ఆ కుటుంబాన్ని పరామర్శించారా? అని అడుగుతున్నా. హిందూపురంలో దసరా పండుగ రోజు అత్తాకోళ్లలపై గ్యాంగ్‌రేప్ చేస్తే, మూడు రోజులైనా అరెస్టు చేయాలనే ఆలోచన రాలేదు. అక్కడి ఎమ్మెల్యే బాలకృష్ణ.. ముఖ్యమంత్రికి బావమరిది. వియ్యంకుడు కనీసం చూడడానికి కూడా పోలేదు.

# తీవ్ర తుపానుగా 'దానా'

వేగంతో కదులుతూ ఒడిశా, పశ్చిమ బెంగాల్ వైపు ప్రయాణిస్తోంది. గురువారం తెల్లువారుజామున తీవ్ర తుపానుగా మరింత బలపడునుంది. ప్రస్తుతం పారాదీప్‌కు ఆగ్నేయంగా 420 కి.మీ., దమరకు 450 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. క్రమంగా ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరాల్లో పూరీ-సాగర్ ద్వీపం మధ్య గురువారం అర్ధరాత్రి నుంచి తీరం దాటే ప్రక్రియ ప్రారంభం కానుంది. శుక్రవారం ఉదయానికి ఒడిశాలోని బిటర్క నికా%-%దమర వద్ద తీరం దాటే సూచనలు కనిపి స్తున్నాయని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. తీవ్ర తుపానుగా బలపడటంతో తీరం దాటే సమయంలో గంటకు 100-110 కి.మీ. వేగంతో, గరిష్టంగా 120 కి.మీ. వేగంతో ఉధృత గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. దీని ప్రభావం ఒడిశా, పశ్చిమ బెంగాల్‌పై తీవ్రంగా ఉంటుందన్నారు. అదేవిధంగా గురువారం మధ్యాహ్నం తర్వాత ఉత్తరాంధ్రలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా ఒడిశా సరిహద్దు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందనీ.. మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడా మోస్తరు వానలు పడతాయని తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు తెలిపారు. శుక్రవారం ఉత్తరాంధ్ర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందనీ.. మత్స్యకారులెవరూ 25వ తేదీ వరకూ వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

### లోపాలు తేలినా.. నష్ట నివారణ చర్యలు తీసుకోలేదు

బుధవారం బి.నాగేంద్రరావును మూడున్నర గంటలకుపైగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. 120కిపైగా ప్రశ్నలు వేసింది. నిర్వహణ, పర్యవేక్షణ (ఓఅండ్ఎం) విభాగానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక వ్యవస్థ లేదని.. క్షేత్ర స్థాయి అధికారులకు ప్రాజెక్టుల నిర్వహణపై ఎప్ప టికప్పుడు ఆదేశాలిస్తామని ఈ సందర్భంగా కమి షన్‌కు నాగేంద్రరావు వివరించారు. తమ తనిఖీల నివేదికలను కమిషన్‌కు అందజేశారు. డిఫెక్ట్ లయ బిలిటీ పీరియడ్‌లో బరాజ్‌లకు రక్షణ చర్యలు తీసు కోవాలని.. వర్షాకాలానికి ముందు, తర్వాత, మధ్య లో పరీక్షలు నిర్వహించి నివేదికలు అందించాలని తాము కోరినా రామగుండం ఈఎన్సీ చేయలేదని వివరించారు. ఐఎస్ కోడ్, కేంద్ర జలసంఘం మా న్యువల్స్‌ను కూడా పాటించలేదని ఆరోపించారు. బరాజ్‌ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ముగిసినట్టు నల్లా వెంకటేశ్వర్లు నుంచి తమకు ఎలాంటి సమాచారం అందలేదన్నారు. గేట్ల నిర్వహణలో ఆపరేషన్ ప్రోటోకాల్ పాటించినట్టు సమాచారం లేదని.. వరద ఉధృతితో దిగువన రక్షణ పనులు దెబ్బతినడానికి అది ఒక కారణం కావొచ్చని తెలిపారు.

# బీజేపీ జాతీయ అధ్యక్ష రేసులో కిషన్‌రెడ్డి?

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను బీజేపీ అధిష్టానం వేగిరం చేసింది. డిసెంబర్ కల్లా కొత్త అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియ పూర్తయ్యేలా అన్ని రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్ని రాష్ట్రాల యూనిట్‌లను ఆదేశించింది. ఈసారి దక్షిణాది రాష్ట్రాల వారికే అవకాశం ఎక్కువగా ఉందని, తద్వారా అక్కడ పార్టీ మరింత బలోపేతం దిశగా చర్యలుంటా యని బీజేపీ వర్గాలు బలంగా చెబుతున్నాయి. ఇప్పటికే సంస్థాగత ఎన్నికల నిర్వహణకు పార్టీ ఎంపీ కె.లక్ష్మణ్ నేతృత్వంలో ఎన్నికల కమిటీని నియమించారు. కమిటీ రెండ్రోజుల కిందటే పార్టీ కీలక నేతలతో వర్క్‌షాప్ నిర్వహించి సంస్థాగత ఎన్ని కల ప్రక్రియపై మార్గదర్శనం చేసింది. బీజేపీలో మొదట బూత్, ఆ తర్వాత మండల, ఆ తర్వాత జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తారు. ఎన్నికల అధికారులు ప్రకటించే తేదీల్లో బూత్, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అధ్యక్ష ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడి ఎన్నికతోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి ఎన్నిక కూడా నిర్వహిస్తారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల తర్వాత రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవాలి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాష్ట్రాల అధ్యక్షుడిని ఎన్నుకోనుండగా, జాతీయ కౌన్సిల్ సభ్యులు జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి కావడానికి దాదాపు 2 నెలల సమయం.. అంటే డిసెంబర్ రెండో వారానికి పూర్తవుతుంది, ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడి పేరును ప్రకటిస్తారు.

### దక్షిణాదికే అవకాశమెక్కువ..

ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం గత ఏడాది డిసెంబర్‌తో ముగిసినా సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఆయన పదవీకాలాన్ని జూన్ 30 వరకు పొడిగించారు. ఆ తర్వాతా ఆయన్నే కొనసాగిస్తున్నారు. ఆరు నెలల నుంచి వివిధ పేర్లపై బీజేపీ కసరత్తు చేస్తోంది. ఇందులో తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డితోపాటు సీనియర్ నేతలు శివరాజ్‌సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), సునీల్ భూపేంద్ర యాదవ్ (రాజస్తాన్), దేవేంద్ర ఫడ్నవీస్ (మహారాష్ట్ర), ధర్మేంద్ర ప్రధాన్ (ఒడిశా)ల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. అయితే కర్ణాటకలో తిరిగి అధికారం చేజిక్కించుకోవడం సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో పార్టీని మరింత విస్తరించాలని భావిస్తున్న బీజేపీ.. దక్షిణాది రాష్ట్రాల నుంచే అధ్యక్షుడిని ఎంపిక చేస్తుందని బలమైన ప్రచారం జరుగుతోంది. జనవరిలో ఢిల్లీ అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశమున్న దృష్ట్యా, డిసెంబర్ రెండు లేదా మూడో వారానికి కొత్త అధ్యక్షుడి నియామక ప్రక్రియ పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో అధినాయకత్వం ఉంది.

# శారదా పీఠానికి భూకేటాయింపులు రద్దు

ప్రభుత్వం జరిపిన భూకేటాయింపులను రద్దుచేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. సంబంధిత జీవోలను రద్దుచేయాలని తీర్మానించింది. అలాగే మహిళలకు దీపావళి కానుక ప్రకటించింది. ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఎన్నిక ల ముందు ఇచ్చిన హామీని ఈ నెల 31 నుంచి అమ లు చేసేందుకు ఆమోదముద్ర వేసింది. బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉచిత ఇసుకలో సీనరేజ్ తదితర పన్నుల రద్దు, ఆలయ పాలకమండళ్లలో సభ్యుల సంఖ్య పెంపు, బ్రాహ్మణులు, నాయీబ్రాహ్మణుల నియామకం, శారదాపీఠానికి భూకేటాయింపులు రద్దు తదితర నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర వెల్లడించారు. దీపావళి(31వ తేదీ) నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు కానుండగా.. దీనికి 3-4 రోజుల ముందే బుకింగ్ ప్రారంభించనున్నట్లు మనోహర్ తెలిపారు. సిలిండర్ ధరను డెలివరీ సమయంలో లబ్ధిదారులే చెల్లించాల్సి ఉంటుందని.. డెలివరీ అయిన 48 గంటల్లో ఆ డబ్బులు వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని చెప్పారు. 31 నుంచి మార్చి నెలాఖరులోపు ఒక దఫా సిలిండర్ పొందవచ్చున్నా రు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి 4 నెలలకు ఒక సిలిండర్ చొప్పున.. ఏప్రిల్ 1 నుంచి జూలై నెలాఖరు వరకు మొదటిది, ఆగస్టు 1 నుంచి నవంబరు నెలాఖ రు వరకు రెండోది, డిసెంబరు 1 నుంచి మార్చి నెలాఖరు వరకు మూడో సిలిండర్ పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒక విడతలో సిలిండర్‌పై రాయి తీ కింద ప్రభుత్వంపై రూ.894.92 కోట్లు, మూడు విడతల్లో ఏడాదికి రూ.2,684 కోట్లు భారం పడుతుందన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నా రు. కార్డుల డిజైన్లు ఖరారు చేసిన వెంటనే మంజూ రు చేస్తామన్నారు. శారదాపీఠానికి తిరుమలలో గత ప్రభుత్వం 9 వేల చదరపు అడుగులు కేటాయించ గా.. పీఠం ఏకంగా 25 వేల చ.అడుగుల్లో నిర్మాణాలు చేసి అద్దెలకు ఇచ్చుకుంటోందని పార్థసారథి తెలిపా రు.





## జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులకు సాయి గౌడ్ తరపున ఆర్థిక సహాయం అందజేత

**జిన్నారం, అక్టోబర్ 23 ( డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలో 2023-2024 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులకు రాళ్ళకత్వ గ్రామానికి చెందిన సాయి గౌడ్ తాను ముందుకు వచ్చి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించి మొదటి ర్యాంకు వచ్చిన విద్యార్థికి 5000 వేల రూపాయలు రెండవ ర్యాంకు వచ్చిన విద్యార్థికి 3000 వేల రూపాయలు మూడవ ర్యాంకు వచ్చిన విద్యార్థికి 2000 వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపద్యాయులు మరియు జీ ఎస్ కె యువసేన సభ్యు లు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యాండ్ రైటింగ్ కాంపిటేషన్ లో శ్రీ ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**పిఠాపురం, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్) :** ద నేషనల్ ఇన్ స్టిట్యూట్ కళాభారతి చైల్డ్ ఆర్ట్స్ ఇన్ స్టిట్యూట్ ఛత్రపతి శంభోజి నగర్ ముంబయి వారు నిర్వహించిన నేషనల్ హ్యాండ్ రైటింగ్ అండ్ డ్రాయింగ్ 2024 కాంపిటేషన్ లో పిఠాపురం పట్టణానికి చెందిన శ్రీ ఆదర్శ హై స్కూల్ విద్యార్థిని పెనుమల్లు జనని తన ప్రతిభ కనబరిచింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని జనని శ్రీ ఆదర్శ హై స్కూల్ లో 7వ తరగతి చదువుతుంది. విద్యార్థినికి కళాభారతి చైల్డ్ ఆర్ట్ ఇన్ స్టిట్యూట్ సిల్వర్ మెడల్ తో సత్కరించారు. అదే విధంగా కళాభారతి చైల్డ్ ఆర్ట్ ఇన్ స్టిట్యూట్ ఆధ్వర్యంలో శ్రీ ఆదర్శ హై స్కూల్ కరస్పాండెంట్ పి.ఎన్.వసంత ప్రసాద్ కి ద్రోణాచార్య అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా జాతీయ స్థాయిలో పాల్గొన్న, గెలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ పి.ఎన్.వసంత ప్రసాద్ అభినందించారు. ఉపాధ్యాయ బృందం, తదితరులు ద్రోణాచార్య అవార్డు అందుకున్న పి.ఎన్.వసంత ప్రసాద్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కాంపిటేషన్ లో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్ తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**నంగునూరు అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో వివిధ గ్రామంలో బుధవారం రోజున గట్ల మల్యాల, కొండరాజు పల్లి, అంక్సాపూర్, ముండ్రాయి, రాంపూర్, గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప, ఏపీవో మహిపాల్, కాంగ్రెస్ టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, తప్పెట శంకర్, జంగిటి శ్రీనివాస్, రాగుల కృష్ణ, దాసరి కిషన్, తిప్పని రమేష్, రంగు అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు



# పక్షులువాలని చెట్లతో.. ప్రజారోగ్యం పాడవుతున్నా పట్టించుకోని నగర పాలక సంస్థ

### కాకినాడ జిల్లా కేంద్రంలో డిప్యూటీ సిఎం సమీక్ష ఆదేశాలు బేఖాతర్..

### హైకోర్టు స్పందించినా పట్టించుకోని ప్రభుత్వం..!

### ప్రతి చెట్టుకు ప్లకార్డులు కట్టి నిరసన చేపడతామంటున్న పౌర సంక్షేమ సంఘం

**కాకినాడ, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్) :** జిల్లాకేంద్రంలో ప్రజలకు అనారోగ్యకరంగా పర్యావరణానికి హానికరంగా వున్న కోనోకార్పస్ ఏడాకుల చెట్లు తొలగించకుండా నగర పాలక సంస్థ చేస్తున్న నిర్లక్ష్యం అత్యంత దురదృష్టకరమని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు ఒక ప్రకటనలో నిరసన వ్యక్తం చేశారు. పక్షులు వాలని చెట్లు మానవాళికి ఉపయోగం లేదని హైకోర్టు సైతం పేర్కొన్నప్పటికీ కోనో కార్పస్ చెట్లు, ఏడాకుల చెట్లు నరకకూడదని దాఖల్కైన కేసును ధర్మాసనం కొట్టి వేసినప్పటికీ చెట్లను తొలగించే చర్యలు తీసుకోవడం లేదన్నారు. నగరంలో 35వేల విషపూరిత చెట్లు వుండగా వాటిని తొలగించి వేప వంటి మొక్కలు నాటించే ప్రక్రియ చేపట్టలేక ప్రజల ఆరోగ్యాలను గాలికొదిలేసి చేతులెత్తేయడం తగదన్నారు. గత కమీషనర్ వెంకట్రావు బోట్ క్లబ్ పార్కులో వీటిని తొలగించగా ఆయన బదిలీ తరువాత వాటి జోలికి వెళ్ళడం లేదన్నారు. అంచెలంచెలుగా తొలగించాల్సిన ప్రణాళిక చేపట్టకపోతే డిప్యూటీ ముఖ్యమంత్రి ఫోటోతో తొలగించాల్సిన ఆదేశాల ప్రకటన ప్లకార్డులను ప్రతి కోనో కార్పస్ ఏడాకుల చెట్లకు నిరసనగా తగిలిస్తామని రమణరాజు పేర్కొన్నారు. ఆరంభ శూరత్వంగా ప్రహసన ప్రాయం కావడం పట్ల ఎందుకు తొలగించలేకపోతున్నారో ప్రకటన ద్వారా ప్రభుత్వం వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ఏడాకుల చెట్లు వలన శీతాకాలంలో వాటి పుప్పొడి కారణంగా ఉబ్బసం వ్యాధులు అధికం అవుతాయన్నారు. తీవ్ర దుర్గంధం వ్యాపించడం వలన పార్కుల్లో వాకర్స్ భరించలేరన్నారు. వీటి కారణంగా గర్భిణీలు గర్భస్రావం ఎదుర్కొంటున్న దురదృష్టకర దుస్థితి కూడా వుందన్నారు. అసెంబ్లీలో రాష్ట్ర వ్యాప్తంగా వీటి తొలగింపు కోసం ఆరోగ్యకర చర్చ చేయాల్సిన అవసరం వుందన్నారు.



## "టార్చ్ ల్కెట్" లఘు చిత్రానికి బెస్ట్ ఫిలిం అవార్డు

**పిఠాపురం, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్) :** విశాఖపట్నంలో నిర్వహించిన నేషనల్ లెవల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో యధార్థ సంఘటనల ఆధారంగా చిత్రీకరించిన "టార్చ్ ల్కెట్" లఘు చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. ఎందరికో కనువిప్పు కలగాలని, ప్రస్తుత దైనందిన జీవితంలో ఎన్నో ఒడిదుడుకుల మధ్య సాగిన జీవిత ప్రయాణమే ఈ "టార్చ్ ల్కెట్" లఘు చిత్రం సారాంశం. ఈ చిత్రం ద్వారా మరెందరికో కనువిప్పు కలగాలని మేము చేసిన ఈ ప్రయత్నానికి నేషనల్ లెవల్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ లఘు చిత్రంగా ఎంపిక కావడం మాకు, మా చిత్ర సిబ్బందికి చాలా సంతోషంగా వుందని నటీమణి అరుణా చౌదరి తమ ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజంలో సందేశాత్మక లఘు చిత్రాలు ప్రేక్షకులని ఎంతగానో ప్రభావితం చేస్తున్నాయని చిత్ర దర్శకుడు రమేష్ జంగాల తెలిపారు. సోషల్ అవేర్నెస్ షార్ట్ ఫిల్మ్ మంచి ప్రశంసలతో పాటు, అవార్డుని పొందడం కూడా చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ షార్ట్ ఫిల్మ్‌లో బెజవాడ మస్తాన్, అరుణా చౌదరి నటించగా, కెమెరామెన్ శేషు కేశవమఠం, రమేష్ జంగాల దర్శకత్వం వహించారు.



## టెలికాం అడ్వైజరీ మెంబర్‌గా మేకల కృష్ణ



**పిఠాపురం, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్):** ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్‌గా జనసేన పార్టీ నాయకుడు మేకల కృష్ణను నియమించారు. 2024 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో కాకినాడ పార్లమెంటుస్థాయిలో తుని, ప్రత్తిపాడు, పిఠాపురం అసెంబ్లీ నియోజవర్గాలకు సంబంధించిన కాకినాడ పార్లమెంటరీ అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ గెలుపు కొరకు కృషిచేసినందుకు, అదేవిధంగా కూటమి తెలుగుదేశం అభ్యర్థుల్కైన తుని, ప్రత్తిపాడు నియోజవర్గం యనమల దివ్య, వరుపుల సత్యప్రభరాజా గెలుపు కొరకు తగు కృషి చేయడం వలన జనసేనపార్టీ తరపున కాకినాడ పార్లమెంటు నియోజవర్గస్థాయిలో తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ తన సేవలను గుర్తించి, జనసేనపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు సిఫార్సు మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్‌గా నియమించడం జరిగిందన్నారు. తనను ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా టెలికాం అడ్వైజరీ మెంబర్‌గా నియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షుడు, పిఠాపురం శాసన సభ్యుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, కాకినాడ పార్లమెంటరీ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ప్రత్తిపాడు నియోజవర్గం ఇన్చార్జి వరుపుల తమ్మయ్యబాబు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసులకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. పార్టీలో కష్టించి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ అధ్యక్షుడు కీలకమైన బాధ్యతలు అప్పగిస్తునారని, ప్రతి ఒక్కరు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు

**పిఠాపురం, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్) :** పిఠాపురం నియోజకవర్గంలో గొల్లప్రోలుమండలం దుర్గాడ గ్రామము బిసి కాలనీ నందు నివాసం ఉంటున్న బీద కుటుంబంనకు చెందిన పొన్నాడ పాము భార్య పొన్నాడ నాగమణి అకాలంగా మరణించినది. పొన్నాడ నాగమణి మరణ విషయంను దుర్గాడ గ్రామ జనసైనికుడు, జిల్లా జనసేన కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసుకు తెలియజేయగా వెంటనే స్పందిన జ్యోతుల శ్రీనివాసు పోన్నాడ పాము నివాసానికి వెళ్ళి పొన్నాడ నాగమణిల మరణం పట్ల నివాళి అర్పించి, పొన్నాడ పాముకి వారి కుటుంబసభ్యుల్కెయిన పోన్నాడ ఆదివిష్ణు, వేణమ్మకు తగు భరోసాను ఇస్తూ... పొన్నాడ నాగమణి మరణం బీమాకు సంబంధించిన విషయంలో జనసేన పార్టీ తరుపున తగు సహాయసహకారం అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మృతురాలు పొన్నాడ నాగమణి దశదిన కార్యక్రమాలు (పెద కార్యం) నిమిత్తం జ్యోతుల శ్రీనివాసు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్ కందా శ్రీనివాస్, మొగిలి శ్రీను, జ్యోతుల సీతరాంబాబు, పోలం త్రిమూర్తులు, చేశెట్టి భద్రం, మంతిన గణేష్, దూళ్ళ శివ, కోలా శివ, సఖినాల లచ్చబాబు, సాయిప్రియ సేవాసమితి జిల్లా కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

### పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్ అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్):** ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొవాలని ఉపాధి పొందాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (12) మందికి రూపాయలు-41, 26,216 లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 03, మందికి రూపాయలు -8,47,615 లక్షలు, మొత్తం 49,లక్షల 73వేల 831 రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (15) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారాజిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ



ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ఏ.సత్యనారాయణ,ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహా స్వామి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, టీపిఓ సాయిరాం,ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్టీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాత లోగో　　　　కొత్త లోగో

# లోగో మారింది

**డైలీ రిపోర్ట్:న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్):** భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ బిఎస్ఎన్ఎల్ ఇప్పుడు మరింత పాపుల్ అవుతోంది. గతంలో వెలుగు వెలిగి ఒక్కసారిగా పడిపోయిన బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు ఒక్కసారిగా లేచింది. ప్రైవేట్ టెలికాం సంస్థలు అయిన రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియాల టారీఫ్ ప్లాన్స్ పెంచడమే. ఈ సంస్థలు రీఛార్జ్ ధరలు పెంచినా.. బీఎస్ఎన్ఎల్ మాత్రం ఎలాంటి ధరలు పెంచలేదు. దీంతో చాలా మంది వినియోగదారులు తమ నంబర్లను బీఎస్ఎన్ఎల్‌కు పోర్ట్ పెట్టుకుంటున్నారు. దేశంలో సొంత టెక్నాలజీతో 4జీ సేవలు అందుంబాటు లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అంతేకాదు 5జీని కూడా వచ్చే ఏడాదిలో దేశ వ్యాప్తంగా అమలు అయ్యే లా పనులు కూడా శర వేగంగా కొనసాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో బీఎస్ఎన్ఎల్ సంస్థ లోగోలో మార్పులు చేసింది. కొత్తగా 5జీ సేవలను ప్రారంభించేందుకు సిద్ధమ వుతున్న కంపెనీ లోగోలో రంగుల్లో మార్పులు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దేశంలోని ఎంపిక చేసిన సర్కిల్స్‌లో 4 సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా 4జీ సేవలను విస్తరించేందుకు ప్రయ త్నాలు చేస్తోంది. లోగోలో కాషాయం, తెలుపు, గ్రీన్ కలర్స్‌తో లోగోను రూపొందించింది.

# హెచ్ఆర్డిసిఎల్ అధికారులతో సమావేశమైన బడంగ్పేట్ మేయర్



**బాలాపూర్ , అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో హెచ్ఆర్డీసీఎల్ అధికారులతో సమావేశం అయిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. సమావేశంలో ఆర్సిఐ రోడ్డు నుండి ఎయిర్పోర్ట్ హోటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు పనులను త్వరగా ప్రారంభించడానికి అవసరమైన సూచనలను చేశారు. అనంతరం రోడ్డు యొక్క హద్దులను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్డిసిఎల్ ఈఈ విజయ్ కుమార్, డీఈఈ నర్సింహ రాజు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్ గంగుల ప్రభాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూఢ ఛైర్మెన్ కు శుభాకాంక్షలు తెలిపిన పట్వారీ శశిధర్ టీమ్ సభ్యులు




**మహబూబ్ నగర్ జిల్లా:(డైలీ రిపోర్టర్ )అక్టోబర్ 23:** నూతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ (మూఢ) చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్వారీ శశిధర్ టీమ్ సభ్యులు.బుధవారం మహబూబ్ నగర్ లోని జె.జె ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమం లో పాల్గొని ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతోసత్కరించారు.అనంతరం శశిధర్ మాట్లాడుతూ

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా,సైనికుడిలా తాను చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఇంత గొప్ప బాధ్యతలు ఇవ్వటం తనకు ఎంతో ఆనందంగా ఉందని తన స్నేహితుడు ఇంత గొప్ప స్థాయికి చేరినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రజలకు సేవలు అందించాలని కోరుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మందను ఢీకొట్టిన టిప్పర్

## 30 గొర్రెల మృతి .. అందోల్ సమీపంలో ఘటన



**ఆందోల్,అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్):** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల్ అతివేగంగా వచ్చిన టిప్పర్ గొర్రెల మంద పైకి దూసుకెళ్లింది దీంతో 30 గొర్రెల వరకు మృతి చెందాయి. ఈ సంఘటన ఆందోల్ మండలంలోని సంగుపేట గ్రామ సమీపంలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. మహబూబ్నగర్ నారాయణపేట జిల్లా నారాయణపేట మండల్ కంసాన్పల్లి గ్రామం ఫకీరప్పకు చెందిన గొర్రెలు, కాపర్లు గొర్రెలను మేపుకుంటూ సంచరిస్తున్నారు. అందులో భాగంగానే బుధవారం ఎన్ హెచ్ 161 జాతీయ రహదారి రోడ్డు సంగుపేట సమీపంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ సమీపంలో మేపుతుండగా సరపల్లి గ్రామం చెందిన శివరాజ్ గౌడ్ అనే వ్యక్తికి సంబంధించినటిప్పర్ ఢీ కొట్టింది. దీంతో 30కి గొర్రెలు అక్కడికక్కడే మృత్యువాత కు గురయ్యాయి మరికొన్ని తీవ్రంగా గాయపడ్డాయి. ఉపాధి కోసం వలస వస్తే 30 గొర్రెలు మృతి చెందడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు.గొర్ల కాపరి సమాచారం మేరకు టిప్పర్ డ్రైవర్ ను జోగిపేట పోలీస్ స్టేషన్ తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు.





# కేంద్ర ప్రభుత్వ పథకములపై జిల్లా అధికారులతో సమీక్ష

**ఏలూరు ,అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్):** ఏలూరు కలక్టరేట్, గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశము (దిశ) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకములపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా కలెక్టరు కె. వెట్రిసెల్వి , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ , చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ , ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు , జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి , పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.







# ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలి

## మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




మహబూబాబాద్ అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్): జాతీయ,రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు, ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,అన్నారు. మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని, అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్ లను మూసివేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని, పోలీస్ కళాజాత, కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని,కళాజాతతో పాటు, మెడికల్ బృందం,పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై తోపాటు, ఇతర రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాలపై సైతం రహదారుల అసిస్టెంట్ ఇంజనీర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు కలిసి పనిచేయాలన్నారు. దెబ్బతిన్న ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్ల గుంతలు పూడ్చడం, ముళ్ళపోదలు,చెట్ల కొమ్మలు తొలగించడం పూర్తి చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.మున్సిపల్, గ్రామీణ ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదికన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు,క్రమం తప్పకుండా వాహనాల తనిఖీ నిర్వహించాలన్నారు.జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఆటోలు, బస్సుల వివరాలు సేకరించి, ఆ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రూల్స్ ప్రకారం ప్రయాణించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు,

**తక్షణమే చర్యలు తీసుకోవాలి**

జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో (20) బ్లాక్ స్పాట్స్ గుర్తించామని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్పెక్టర్లు సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు. జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్ లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ బి,పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్లపోదలు,చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలని, అలాగే అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు, పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, ఆర్అండ్ బి ఈఈ భీమ్లనాయక్, డిర్టీవో జైపాల్ రెడ్డి, ఆర్టిఓ సాయి కిరణ్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వేంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురలీధర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, నేషనల్ హైవే డిఈ అమీర్, బషీర్,కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతులకు మద్దతు ధర అందించాలి

## చక్కర కర్మాగారాలు యజమాన్యాలు రైతులకు సహకరించాలి.

## చక్కర కర్మాగార్ల యజమాన్యాలు రైతు సంఘాలతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష




**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్):** చెరుకు సాగు ఖర్చులు గణనీయంగా పెరిగిపోవడం, చెరుకు పంట సాగు చేసే రైతులకు మద్దతుధర అందించే చక్కెర కర్మాగారాల యాజమాన్యాలు కృషి చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు . బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో షుగర్ ఫ్యాక్టరీ యజమానులు రైతులతో ఏర్పడేసిన సమీక్ష సమావేశంలో పలు సూచనలు చేశారు.చెరుకు మద్దతు ధర, కూలీల కొరత, వాహనాల సౌకర్యాల సమస్యలపై ఈ సమీక్ష లో చర్చించారు . ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం చెరుకు మద్దతు ధరను టన్నుకు రూ. 3682/-గా నిర్ణయించిందని అధికారులు తెలియజేశారు. రైతుల అభిప్రాయం ప్రకారం, 2024-25 సంవత్సరం లో షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మేట్రిక్ టన్నుకు రూ. 4500/- చెల్లించాలన్న రైతులు డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులకు న్యాయం జరిగేలా, పంటకు తగిన ధర అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తన పంటలకు తగిన లాభాలను పొందాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు మరింత చురుకుగా వ్యవహరించాలని అన్నారు. నేటి పరిస్థితుల్లో సాగు ఖర్చులు గణనీయంగా పెరుగుతున్నాయని, యాజమాన్యాలు తగిన మద్దతు ధరను ప్రకటించాలని సూచించారు. రానున్న కాలంలో చెరకు పంట సాగు,దిగుబడులు తగ్గకుండా ఉండాలంటే షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యాలు ,ఇప్పటి నుండే రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరుకు పంటకు సరైన ధర అందించే విధంగా మద్దతు ధర పెంపు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాలను పరిష్కరించడం ద్వారా రైతుల భవిష్యత్తు దృఢంగా ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. దీంతో రైతులు చెరుకు సాగు మరింత పెంచే అవకాశం ఉందని దీంతో పరిశ్రమలకు కావలసినంత చెరుకు భవిష్యత్తులో సరఫరా అయ్యే అవకాశము ఉండదన్నారు . చెరుకు పంట సాగులో పెట్టుబడులు, విత్తనాలు, ఎరువులు, కూలీల సమస్య, వాహనాల కొరత వంటి అంశాల కారణంగా పంట సాగు ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి అన్నారు. చెరుకు టన్ను కు కనీసం రూ. 4500/- మద్దతు ధరగా నిర్ణయిస్తేనే రైతులు లాభదాయకంగా వ్యవసాయం చేయగలమని రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు . షుగర్ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్‌లకు, కలెక్టర్ కు వివరించడంతో పాటు, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సహకారాలు అందించాలని కోరారు . ఈ సమీక్షలో సి డి సి చైర్మన్ రామిరెడ్డి , షుగర్ కేన్ కమిషనర్ రాజశేఖర్ , రైతు సంఘం నాయకులు , గణపతి షుగర్, గాయత్రి షుగర్స్ మాగి , గంగా కావేరి ఆగ్రో ప్రోడక్ట్ ఫ్యాక్టరీ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .



## మత సామరస్యానికి భక్తి విశ్వాసాలకు ప్రతీక దర్గా ఇర్ఫానీ

### ముక్కులు చెల్లించుకున్న వేలాది భక్తులు

**సంగారెడ్డి ,అక్టోబర్23(డైలీ రిపోర్ట్ ):** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇర్ఫానీ దర్గా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి, వేలాది మంది భక్తులు జిల్లా నలుమూలల నుండే కాకుండా ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద సంఖ్యలో విచ్చేశారు వేలాది మంది భక్తుల రాకతో ఇర్ఫానీ దర్గా ప్రాంగణమంతా సందడిగా మారింది.సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హాబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హాబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 22వ ఉర్సు ఉత్సవాలు పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. . సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు ప్రారంభమై పట్టణంలోని పురవీధుల మీదగా దర్గాకు చేరుకున్నది. పీఠాధిపతి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ సమర్పించారు. అనంతరం రాత్రి 8గంటలకు గంధారాధన నిర్వహించి, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా లో వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన కవులు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరైనారు. ఉత్సవాలలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఇర్ఫానీ దర్గా కమిటీ సభ్యులకు భక్తులు అభినందనలు తెలియజేశారు.జీవితంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను ప్రోత్సహించడానికి ఇర్ఫానీ అవార్డులను అందజేస్తారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవాజ్ ధ్యోబంధీ , ఆజం షాకిరీ, వహీద్ అన్సారి, షేక్ అహ్మద్ జియా, ఎం ఎ మనాన్ షౌకత్, ముహమ్మద్ మహమూద్ అలీ,షకీల్ జహీరాబాది ,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ ఖాదర్ ఫైసల్, షబ్బీర్ అహ్మద్, సలీం ఖాన్, మహమ్మద్ ఇర్ఫానీ, అసద్ అలీ, అహ్మద్ బిన్ ఉమర్, షేక్ షకీల్ అహ్మద్, మహమ్మద్ గౌస్, ఫయాజ్, సలాం ఖాన్, మహమ్మద్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్ఫానీ బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు అందుకున్న మహమ్మద్ సిద్ధిఖ్



**సంగారెడ్డి అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్):** ఉర్స్ యే ఇర్ఫానీ సందర్భంగా, జీవితంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను ప్రోత్సహించడానికి ఇర్ఫానీ అవార్డులను అందజేస్తారు. సంగారెడ్డికి చెందిన ఆక్టివ్ సుప్రసిద్ధ పాత్రికేయుడు, ఎన్‌వి న్యూస్ ఎడిటర్ ముహమ్మద్ సిద్దిఖ్ కి ఈ సారి బెస్ట్ జర్నలిస్ట్ అవార్డు లభించింది. మహమ్మద్ సిద్ధిఖ్ తెలుగు దినపత్రిక, మాస పత్రికలు ప్రచురించారు అదేవిధంగా ఉర్దూ మీడియాతో కూడా అనుబంధం కలిగి ఉన్నారు. వార్తల సేకరణలో అనునిత్యం చురుగ్గా పాల్గొని ప్రస్తుతం ఎన్వీ న్యూస్ ఛానల్ ఎడిటర్ గా పనిచేస్తున్నారు. ఆయనకు హజ్రత్ హకీమ్ ఉమర్ బిన్ అహ్మద్ ఫైజ్ అలీ షా చిస్తీ బంధా నవాజీ ఇర్ఫానీ సజ్జదా నాషిన్ బర్గా ఇర్ఫానీ, ఎం ఎ మనాన్ షౌకత్, ముహమ్మద్ మహమూద్ అలీ,షకీల్ జహీరాబాది ,తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యూ జే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్ ఎ ఖాదర్ ఫైసల్ చేతుల మీదగా ఇర్ఫానీ అవార్డును అందజేశారు.

### మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ : ఎంపీడీవో మాధురి

అమనగల్,అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్ ): ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీలో గల నర్సరీ ప్లాంట్ ను బుధవారం ఎంపీడీఓ మాధురి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ హరితహారం మొక్కలు హరితహారం లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు ఉండాలని, నర్సరీలో మొక్కల సంరక్షణ సక్రమంగా నిర్వహించాలని, నర్సరీలో పెరుగుతున్న పిచ్చి మొక్కలన్నిటిని తొలగించి మొక్కల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. మొక్కలను సంరక్షించితే అవి మనల్ని రక్షిస్తాయని తెలిపారు. మొక్కలను పెంచడం వలన అవి చెడువాయువును ఆకర్షించి స్వచ్ఛమైన ఆక్సిజన్ విడుదల చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రవీందర్. విజయ్ రాథోడ్ పాల్గొన్నారు






## గ్రేస్ వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన జాతీయ సేవాధికార సంస్థ

**సంగారెడ్డి అక్టోబర్ 23(డైలీ రిపోర్ట్ ):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం బుధవారం స్థానిక సంగారెడ్డి గ్రేస్ వృద్ధాశ్రమం వద్ద జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు తనికి నిర్వహించారు. ఈ తనికి నందు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ సంగారెడ్డి గ్రేస్ వృద్ధాశ్రమం నందు సీనియర్ సిటీజన్ సమస్యలు గురించి తెలుసుకున్నారు. సీనియర్ సిటిజన్ వారికి భోజన సమస్యలు గురించి తెలుసుకున్నారు. వారికి అరోగ్యమైన ఆహారం అందించాలి అని కోరారు. అదే విధంగా ఆరోగ్యం కూడా బాగా చూస్కోవాలని చెప్పారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. అదేవిధంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని కోరారు.న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.ఈ తనికి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ది. రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి:జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్):** సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి. అన్ని సామాజిక వర్గాల విశ్లేషణ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ సి నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాదులోని బీసీ కమిషన్ కార్యాలయం నుండి బిసి కమిషనర్ సభ్య కార్యదర్శి శ్రీమతి బాలమాయ దేవి అధ్యక్షతన గూగుల్ జూమ్ మీట్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టర్ క్యాంపు కార్యాలయమునుండి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ సి. నిరంజన్ మాట్లాడుతూ ఇది అన్ని వర్గాలకు చెందిన సర్వే అని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 30 వ తేదీన ఉమ్మడి మెదక్ జిల్లాలోని మెదక్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో లోపాల్గొనే విధంగా ముందస్తు సమాచారాన్ని ఇచ్చి ఏర్పాట్లు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసేవారు ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాటును ఇవ్వడం జరుగుతుందని వాటిని ఒక్కొక్కరు ఐదు సెట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. అందుకు తగిన విధంగా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామాలలో సామాజిక ఆర్థిక రాజకీయ విశ్లేషణ సర్వే పై అవగాహన పరచాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాకు చెందిన వివిధ సామాజిక వర్గాల వారు ప్రభుత్వం నిర్ధేశించిన ఫార్మాట్ ను సమగ్రంగా పూరించి 5 సెట్లను సంగారెడ్డి కలెక్టరేట్ లో ఈ నెల 30 వ తేదీ న సమావేశం ఉదయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు నిరంతరంగా కొనసాగుతుందని, దరఖాస్తులను బి.సి.కమిషన్ కు అందజేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో బీసీ సంక్షేమ అధికారి జగదీష్, పాల్గొన్నారు.

### ప్రజలకు పరిశుభ్రమైన తాగునీటిని అందించాలి : ఎంపీడీఓ మాధురి



అమనగల్,అక్టోబర్ 23 (డైలీ రిపోర్ట్): తాగునీరు కలుషితం కాకుండా పరిశుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలని అమనగల్లు ఎంపీడీఓ కుసుమ మాధురి గ్రామపంచాయతీ కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండలంలోని మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో మీషన్ భగీరథ ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్ పైకెక్కి తాగునీటిని పరిశీలించారు. వారానికి 3 సార్లు ట్యాంకులను శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ వేయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య ను సూచించారు. ఇంటి ముందు ఉన్న నల్లాలు, ట్యాంకుల ముందు అపరిశుభ్రంగా ఉండకుండా చూసుకోవాలని, మురికినీరు నిల్వవుండటం వల్ల త్రాగునీరు కలుషితమైన ప్రజలు రోగాలబారిన పడతారని వాటి వద్ద పరిశుభ్రంగా వుండే విదంగా చూసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం ప్రతి గ్రామపంచాయతీ కార్యదర్శి, జీపీ ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ.ఈ వాగ్దేవి. కార్యదర్శి వెంకటయ్య, గ్రామస్తులు విజయ్ రాథోడ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707